


2వ పేజిలో...

## సమగ్ర తెలంగాణ ఉద్యమ చరిత్ర

# రావాలి

- ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా.. ఒక్కరే చేసినట్లు ప్రచారం
- దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

## అమెరికా శాంతి చర్చలకు

# భారత్ మద్దతు

వాషింగ్టన్, ఫిబ్రవరి14 : అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు.

2వ పేజిలో...



- ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు
- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోదీ



## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం

2వ పేజిలో...

# చూపాలి

### రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
### నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## ప్రధాని మోడీ అసలు బిసియే

2వ పేజిలో...

# కాదు

- కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు
- రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు



2వ పేజిలో...

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో

# ప్రభుత్వం

- పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

సంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్య లు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిం దన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరి పాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూ డు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేట ట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు.

హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ర్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నా రు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



2వ పేజిలో...

## స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు

# భాగస్వామి కావాలి

- పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
- స్వచ్ఛాంధ్ర అనేది మనందరి కార్యక్రమం
- పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి...
- నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి
- 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు
- మొదటి స్థానంలో ఎన్టీఆర్.... చివరి స్థానంలో అల్లూరి జిల్లా
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్ర బాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం,..



2వ పేజిలో...

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి

# రికవరీ చేశారా

### రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెళ్తారా
### నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉ

... ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు. భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

... ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా కు 10 పాయింట్లు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్‌కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10పాయింట్లు, ఓడిఎఫ్‌ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రస్ పై ర్యాంకులు ఇచ్చారు.మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా :మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127 పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వ స్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# సమగ్ర తెలంగాణ ఉద్యమం చరిత్ర రావాలి

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి14 : తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా.. ఒక కుటుంబమే పాల్గొన్నట్టు వక్రీకరించారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు.. గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతాలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు రేవంత్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి14 : ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు

**మొదటిపేజీ తరువాయి...**

పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనన్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజీపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి14 : తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను

**మొదటిపేజీ తరువాయి...**

నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

**మొదటిపేజీ తరువాయి...**

కొత్తగా నియామకమైన ఆర్‌టిఎ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్లు వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.



ప్రభుత్వ ఆసుపత్రి లోని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని అన్నారు.మార్చి నుంచి జూలై వరకు ఆశా కార్యకర్త నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఫైర్ ఆడిట్ నిర్వహించాలని అన్నారు.సమ్మర్ హీట్ వేవ్ నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల వద్ద చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చలి వేంద్రాల ఏర్పాటు చేయాలని, వడ గాల్పుల పై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సాంస్కృతిక సారథి కళాకారులచే ఐ.ఈ.సీ మేటిరియల్ లోని అంశాలను బస్టాండ్, మార్కెట్ వంటి ముఖ్యమైన ప్రదేశాల వద్ద ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జిల్లా అధికారుల ట్విట్టర్, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ , జిల్లా వెబ్ సైట్ లలో కూడా హీట్ వేవ్ నుంచి సంరక్షించేందుకు చేపట్టే జాగ్రత్తల గురించి ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న టీచర్లు, కార్యకర్తల ద్వారా గ్రామాలలో ప్రచారం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సమయాలను చేంజ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ.రజిత, ఇన్చార్జి డిపిఓ శేషాద్రి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే భూసేకరణ చేయాలి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: జిల్లాలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమికృత జిల్లా కార్యలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన మండలాల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. మండలాల వారీగా తహసీల్దార్, సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములు ఎన్నో వెరిపై చెయ్యాలని సూచించారు. భూసేకరణ పూర్తి కాగానే భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకి తెలిపారు. కొన్ని భూముల వివరాలు పాత విధానం లో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రలు తయారు చేసుకోవాలి. భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతల తీసుకుంటే సులభంగా వేగంగా అవుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రాసెస్ ఆర్డీవోలు ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలి. టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారుల సమన్వయము తో భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, డీజీఎం ఉమా మహేశ్వర్, డిఈ జ్యోతి, డిఎం మహేశ్వర్ మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా...? అని అడిగారు.పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో నిష్ణార్థులు కావాలన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ ,ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థులందరూ జాయిన్ కావాలని విద్యార్థులను, తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించాలన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగా చదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కులాంతర వివాహాల ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి

## కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి తిప్ప రపు సురేష్

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ కు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్)కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. మంకమ్మ తోటలోని జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులంతార వివాహాల జంటలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ప్రత్యేక రక్షణ చట్టం కోసం తీర్మానం చేసిందని అన్నారు. రాజ్యాంగమే కుల నిర్మూలనకు తన లక్ష్యంగా ప్రకటించుకుంటే దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని అన్నారు. కులంతార వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మాత్రమే జీవో నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇస్తుందని బిసి, మైనార్టీ, ట్రైబల్ డిపార్ట్మెంట్లు ప్రోత్సాహం ఇవ్వడంలేదని అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఒక శాతం ప్రాధాన్యత నివ్వాలని ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కులంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులం కాకుండా వేరే ఏ కులంలో వివాహం చేసుకున్న జంటలకు అందరికీ 10 లక్షల రూపాయలు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల పై దాడులు రోజు రోజుకు రెట్టింపు అవుతున్నాయి అని సగటున్న ప్రతిరోజు ఐదు దాడులు జరుగుతున్నాయని దీనివల్ల దేశంలో తెలంగాణ రాష్టం దళితులపై దాడుల్లో ఆరవ స్థానంలో ఉందని అట్రాసిటీ చట్టం చిత్తశుద్ధితో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి కండె రాజు, దాసరి కనకేష్, జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, ఆక్షిత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: మణుగూరు మండలం పెద్దిపెల్లి గ్రామానికి చెందిన పొడియం దేవా ఇటీవల తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోయింది. అతను హాస్పిటల్‌లో చేరినా, ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆపరేషన్ చేయించుకునే అవకాశం లేకుండా పోయింది. వైద్యులు అతని కాలి శస్త్రచికిత్స కోసం ?90,000 ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల తహసీల్దార్ రాఘవరెడ్డి మానవతా ధృక్పథంతో స్పందించి, స్వంత డబ్బులతో అతన్ని హైదరాబాద్‌కు పంపించి, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ చొరవతో దేవాకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించబడింది, ప్రస్తుతం అతని ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది.తహసీల్దార్ రాఘవరెడ్డి మానవీయ స్పందన పట్ల గ్రామస్థులు, దేవా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఇలాంటి మంచి అధికారులే సమాజానికి అవసరం" అని ప్రశంసించారు. "పేదవాళ్ల కష్టాలను చూసి వెనుకంజ వేయకుండా, తన సొంత డబ్బులతో సహాయం చేసి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించడానికి ప్రయత్నించడం తహసీల్దార్ గొప్ప మనసు.

# కేసీఆర్ కి పంట పొలాలలో పుష్పాభిషేకం

## ముందస్తుగా జన్మదిన వేడుకలు జరుపుకున్న ముఖరా కె గ్రామస్తులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ముందస్తు గా జరుపుకున్నారు, పంట పొలాలో కేసీఆర్ ఫోటో కి పుష్పాభిషేకం చేస్తూ, మళ్ళీ పల్లెలో సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ సారె రావాలి మళ్ళీ కారే కావాలి ,మళ్ళీ రైతు రాజు కావాలంటే మళ్ళీ తెలంగాణ కు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి రంగంలో అభివృద్ధి జరిగింది అని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ప్లకార్డులు ప్రదర్శిస్తూ, బాజా భజంత్రిలు డప్పులు వాయిస్తూ పంట పొలాలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, కేసీఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది అని, మళ్ళీ తెలంగాణ లో అభివృద్ధి జర్గాలంటే, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ కేసీఆరే రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, తిరుపతి, ప్రలాద్, దత్త, శ్రీరామ్ మహిళలు రైతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నాయిని రజిత




హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాయిని రజిత మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆమెను నియామకం చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులోని గాంధీ భవన్ లో శుక్రవారం నియామక పత్రం అందజేశారు. అనంతరం నాయిని రజిత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో మహిళా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. నాయిని రజిత రాష్ట్రస్థాయిలో బాధ్యత చేపట్టడం వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ పట్టణం లోని ఎస్వి ఇంజనీరింగ్ కాలేజీ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ మహిళ ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలనీ, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దనీ, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దనీ, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దుఅని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన. కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్, బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, ఉపాధ్యాయునిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నప్రసాదానికి విరాళం



వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 14 : శ్రీ పార్వతి రాజరాజేశ్వర శివా దీక్ష ట్రస్ట్ సమితికి, 11 రోజుల అన్నప్రసాదం అందించేదుకు వేములవాడ పట్టణానికి చెందిన కోయినేని అంజవ్వ, బాలయ్య (బిల్డర్), శాశ్వత అన్నదాన ట్రస్టుకు 25.116/- రూపాయల విరాళాన్ని శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రంలో అందించారు.

# పెద్దగట్టు జాతరకు 60 ప్రత్యేక బస్సులు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు. లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు. జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని అన్నారు.

# ఘనంగా రాంబాబు పుట్టినరోజు వేడుకలు




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు. శుక్రవారం సూర్యాపేటలో ఆలేటి అనాధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్ (లాలు) నాయక్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిడమర్తి ఉపేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్లో పండ్లు పంపిణీ చేసి పలు వార్డులలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, గంగాధర్, కృష్ణ, వీరబాబు, రవి, అక్తర్, అక్కినపల్లి సైదులు, వెంకన్న, మాస్, సైదులు, ప్రవీణ్, బానోతు జోత్య నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో కలిసి చర్చించి తెలంగాణ కు 50% వాటా వచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా తన స్వంత ఖర్చులతో పనిచేశానని ఏనాడు సంఘం నిధులు వాడుకుని పర్యటనలు చేయలేదని అన్నారు. సంఘం నిధులు 4 కోట్ల రూపాయలు బ్యాంకు లో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. బిఆర్ ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తో పలుమార్లు సమావేశం జరిపి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కు ఉప్పల్ లో ఐదెకరాల స్థలం కేటాయించే విధంగా కృషి చేశానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రములో మహాసభ సభ్యత్వాలను 90 వేలకు అదనంగా 65 వేల సభ్యత్వాలు నమోదు చేసి మొత్తం 1,55,000 లకు సభ్యత్వాలు చేరాయని ఆయన అన్నారు. హైదరాబాదు లోని ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని రిజిస్ట్రేషన్ కోసం నిధుల సేకరణ చేసినప్పటికి మన ఆర్యవైశ్యులే పలురకాలుగా ఇబ్బందులు క్రృష్టించారని ఆయన అన్నారు. ఉప్పల్ లో ఆర్యవైశ్య మహసభకు ఇచ్చిన స్థలం పై గత ప్రభుత్వం జివో ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జివో ఇచ్చే విధంగా పలుమార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి మాట్లాడినట్లు చెప్పారు. ఇతర సంఘాలు, వాసవి క్లబ్ లు తమ సంఘాల పేరున కార్యాలయాల నిర్మాణం కోసం అడిగినప్పటికి కేవలం ఆర్యవైశ్య మహాసభ పేరున మాత్రమే ఎటువంటి భవనాల నిర్మాణం అయిన చేస్తామని తెలిపారు. ఉప్పల్ లో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేసి వాటి ద్వారా వచ్చే అద్దెలను పేద ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం వినియోగిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పొరేషన్ చైర్మన్ గా




కాల్వ సుజాతను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో ఒక జిల్లా మినహా అన్ని జిల్లాలలో మహాసభ జిల్లా అధ్యక్షుల ఎన్నిక పూర్తయిందని,. జిల్లా అధ్యక్షులు అందరూ ఏకగ్రీవంగా తాను ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానం చేశారని అన్నారు. జిల్లా కమిటీ ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర అధ్యక్షులు గా తాను జోక్యం చేసుకుని నిర్ణయం చేయలేనని ఆయన అన్నారు. జిల్లా నాయకులు కూర్చుని కమిటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో ఐకమత్యం లేకపోవడం వలన ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మాజీ కార్యదర్శి బండారు రాజా, ఆర్యవైశ్య ప్రముఖులు మీలా మహదేవ్, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, కర్నాటి కిషన్, బొమ్మిడి లక్ష్మినారాయణ, కక్కిరేణి శ్రీనివాస్, మంచాల రంగయ్య, సింగిరికొండ రవీందర్, కక్కిరేణి చంద్రశేఖర్, బ్రహ్మాండ్లపల్లి మురళి, గోంద్రాల అశోక్, మొరిశెట్టి ఉపేందర్, మీలా వంశి, గోపారపు రాజు, ఖమ్మం, రంగారెడ్డి,మహబూబ్‌నగర్ జిల్లాల నాయకులు, సూర్యాపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరకు అంతా సిద్ధం

**-ఈ నెల16 నుండి 20 వరకు జాతర.**

**-భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు.**

**-సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**

**-అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించాలి.**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగామంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు . అలాగే ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు . దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బంది ని నియమించడం జరిగిందని షిప్టుకు 30 మంది చొప్పున మూడు షిప్టుల్లో 90 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు . మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు అన్నారు . జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో 9 లొకేషన్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగు నీరు అందింస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల,గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను, 12 చోట్ల టబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, మూడు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గుట్ట వద్ద మూడు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఐదు రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. గుట్ట పరిసర ప్రాంతాల్లో ఫుడ్ కమిటీలు పర్యవేక్షిస్తాయని కలుషిత ఆహార పదార్థాల నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందికి కేటాయించిన షిఫ్ట్ ల ప్రకారం విధులకు హాజరు కావాలని 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జాతరలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డిఓ, జాతర నోడల్ అధికారి వేణుమాధవ్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు . ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, సిపిఓ ఎల్ కిషన్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, సూర్యాపేట డిఎస్పి రవి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈవో కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్ఈ ఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్, ఎడిఈ రాములు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణను విరమించు కోవాలి




## పోస్టల్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్టుమెంటును ప్రైవేటీకరణ చేయాలి అనే ఆలోచనతో తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలకు అడ్డుకోవటానికి తపాలా శాఖ లోని అల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ ,నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ లు అన్ని కలిసి పి జె ఎ సి గా గా ఏర్పాడి ఈ నెల 11 వ తేదిన పోస్టల్ సెక్రటరీ కి 13 డిమాండ్ లతో నోటీసు ఇవ్వటం జరిగిందని పోస్టల్ జేఏసీ నాయకులు ఉన్నారు స్థానిక సూపరిండెంట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేసే గ్రామీణ తపాలా ఉద్యోగులను రానున్న 8 వ వేతన సంఘంలో చేర్చటం,కమలేష్ చంద్ర పే కమిటీ లో పెండింగ్ లో ఉన్న మెడికల్, గ్రాడ్యుటి అమలు చేయటం, ఈ మధ్య తపాలా శాఖను ప్రైవేటీకరణ చేయటం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన 2023 పోస్ట్ ఆఫీస్ ఆక్ట్ ను వెంటనే ఉపసంహరించుకోవడం, యు పి ఎస్, ఎన్ పి ఎస్ కాకుండా పాతపెన్షన్ స్కీమ్ ను అమలు చేయటం, పోస్ట్ ఆఫీస్ ల నుండి మెయిల్ సెక్షన్ ను వేరు చేసి తపాలా శాఖ ఉద్యుగులను ఇబ్బందులకు గురి చేయటం కొరకు తీసుకువస్తున్న ఐడీసీని ఉపసంహరించుకోవడం అనే ముఖ్య మైన డిమాండ్స్ తో కేంద్ర పిజెఏసీ పిలుపుమేరకు స్థానిక స సూపరింటెండ్ ఆఫీస్ ముందు సూర్యాపేట డివిజన్ పి జె ఎస్ సి ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించడం జరిగిందని అనంతరం సూర్యాపేట డివిజన్ సూపరింటెండెంట్ వి.వెంకటేశ్వర్లుకు మెమొరాండం ఇవ్వటం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ పి జె సి ఏ నాయకులు సుధాకర్, నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక కార్యక్రమాలపై జరుగుతున్న పోరాటాలలో డివిజన్లోని తపాల ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో డివిజన్ పి జె ఎస్ సి నాయకులు పరమేష్, రవి, పుల్లయ్య, కరీం,కరుణాకర్, దివ్య , మగత, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఇస్తున్నది. అందం, ఆస్తి కన్నా.. అనురాగానికే ఓటేస్తున్నది. ఆన్‌లైన్ పెళ్లి సంబంధాల వేదిక.. జీవన్‌సాథీ తాజాగా ఓ సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. దేశంలో 29 శాతం మహిళలు, 47 శాతం పురుషులు.. కాబోయే జీవిత భాగస్వామిలో కేవలం ప్రేమను మాత్రమే కోరుకుంటున్నట్టు చెప్పారు. ఇక ఒంటరి వ్యక్తుల్లో 40 శాతం మంది.. ప్రేమ కోసం మకాం మార్చడానికి కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. అయితే, ఈ విషయంలో తల్లిదండ్రులు కొంచెం కోపంగా ఉన్నారు. వారు మాత్రం.. తమ పిల్లలు తమతోనే ఉండాలని కోరుకుంటున్నారు. ఇక ముంబయి, పూణె,

వస్తే.. చాలామంది 27-30 ఏళ్ల మధ్య వివాహం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారట. అదే.. పెళ్లికి అనువైన వయసని నమ్ముతున్నారు. ఇక పెళ్లి ఖర్చులోనూ భాగస్వామి కూడా భాగం కావాలని 72 శాతం మంది భావిస్తున్నారు. 17 శాతం మంది మాత్రమే.. వివాహ వేడుకను ఆడంబరంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ.. సరైన భాగస్వామి దొరికినప్పుడు ఆలస్యం చేయకుండా వివాహం చేసుకోవాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు. వైవాహిక బంధానికి సౌకర్యమే ముఖ్యమని, సమయపాలన అవసరం లేదని చెబుతున్నారు.

ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

# ఉద్యోగాల పేరుతో మోసం

**మయన్మార్, కంబోడియాలలోని కొన్ని కంపెనీల నిర్వాకం**
**బలవుతున్న భారత యువత**
**నివారించటంలో మోడీ సర్కారు విఫలం**



భారత్‌లో డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు దొరకని, తక్కువ వేతనాలు వస్తుండటంతో అసంతృప్తితో ఉన్న యువతను విదేశీ కంపెనీలు మోసగిస్తున్నాయి. భారీ జీతాలిస్తామంటూ మభ్యపెట్టి%ౌ% తీరా వారు అక్కడికి వెళ్లిన తర్వాత స్కామ్‌లు చేయిస్తున్నాయి. మయన్మార్, కంబోడియా దేశాలు కేంద్రంగా ఇవి జరుగుతున్నాయి. ఇలాంటి కంపెనీల ట్రాప్‌లో పడకుండా చూడటంతో మోడీ సర్కారు విఫలమవుతున్నది. దీంతో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళనకరం. న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లోని దాసౌలి గ్రామంలో ఒక కూరగాయల దుకాణం వద్ద ఉన్న రామ్ జనమ్ రావ్ (35) తన ఫోన్ చూస్తున్నాడు. మయన్మార్‌లోని ఇండియన్ ఎంబసీ నుంచి వచ్చిన ఇ-మెయిల్‌ను ఆయన చదువుతున్నాడు. తన అల్లుడు అజరు కుమార్(22) మయ న్మార్‌లోని మయవాడ్డి ప్రాంతంలో ఐదు నెలలుగా చిక్కుకుపోయాడని ఆగస్టు 6నజనమ్ రావ్.. ఎంబసీకి లేఖ రాశాడు. 'దయచేసి ఓపిక పట్టండి' అంటూ ఆతర్వాతి రోజే ఒకఈ-మెయిల్‌లోఎంబసీ పేర్కొన్నది. "ఆ ప్రాంతం చేరుకోలేనిది. మయన్మార్ యంత్రాంగం నియంత్రణలోలేదు. కాబట్టిఎంబసీకి సహాయకచర్యలుసవాలుగా మారాయి" అని వివరించింది. మలేషియాలోని కౌలాలంపూర్‌లో గల ఒక కాల్ సెంటర్ అజరు కుమార్‌తో పాటు వారి గ్రామానికి దగ్గరలోని మరొక ఇద్దరు సాగర్ చౌహాన్, ఆరుశ్ గౌతమ్‌లకు ఉద్యోగాలు ఆఫర్ చేసింది. " ఇక్కడ (యుపి) ఉద్యోగాలు లేవు. అజరుకు ఏదో ఒక ఉద్యోగం దొరికిందని సంతోషించాను. ఉద్యోగం కోసం ముగ్గురు కలిసి వెళుతుండటంతో నేను దీమాగా ఉన్నాను" అని జనమ్ రావ్ తెలిపాడు. ఆ ఉద్యోగాలు ఫేక్ అని ఆ తర్వాత తేలింది. మహిళల్లా నటించి.. పురుషులను అందినకాడికి దోచుకోవాలంటూ..: ఈ ముగ్గురి లాగే ప్రపంచవ్యాప్తంగా వందలాది మందిని ఇలా తీసుకొచ్చారు. వారంతా మయవాడ్డీలోని ఒక కాంపౌండ్‌లో కంప్యూటర్ల ముందు ఉంటూ, మహిళల్లా నటిస్తూ సంపన్నులైన పురుషులను పరిచయం చేసుకోవాలనే బలవంతపు చర్యలు అక్కడ ఉన్నాయి. థారులాండ్‌తో తూర్పున సరిహద్దును పంచుకునే ప్రాంతమే మయవాడ్డీ. ఇది స్కామ్‌స్టర్లుగా మారిన బాధితుల కథ. తొలుత వీరిని దక్షిణాసియాకు ఉద్యోగాల పేరిట ఆకర్షిస్తారు. ఆ తర్వాత స్కామ్ కాంపౌండ్‌లకు పరిమితం చేస్తారు. అక్కడ వారిని కొత్త సైబర్ ఐడెంటీలు తీసుకోవాలని బలవంతం చేస్తారు. వారి ద్వారా ప్రజలను మోసం చేయించి, అందినకాడికి దోచుకుంటారు. తాము మోసపోతా మన్న విషయం మలేషియాకు వెళ్లే ముందు ఈ ముగ్గురిలో ఏ ఒక్కరికీ అనుమానం రాలేదు. ఈ ప్రాంతం గురించి ఎంతో కొంత అవగాహన ఉన్న ఆరుశ్ గౌతమ్ 2023లో కౌలాలంపూర్‌లో కస్టమర్ సపోర్ట్ సర్వీస్ సంస్థకు నాలుగు నెలలు పని చేశాడు. ఆరోగ్య కారణాలరీత్యా అదే ఏడాది డిసెంబర్‌లో ఉద్యోగాన్ని విడిచి ఇంటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. భారత్‌లో ఉద్యోగం దొరక్క: గతేడాది ఫిబ్రవరిలో ఆరుశ్ గౌతమ్.. కౌలాలంపూర్‌లోని తన మాజీ సహోద్యోగి జితేంద్ర సింగ్ (రోన్ని)ని మలేషియాలో మరో ఉద్యోగం కోసం సంప్రదించాడు. డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న ఆరుశ్ గౌతమ్ స్నేహితులైన అజరు కుమార్, సాగర్ చౌహాన్‌లు కూడా తోడయ్యారు. నెలకు రూ.65 వేల జీతంతో యాంగ్ కియాన్ గ్రూపు ఉద్యోగులను నియమించుకుంటున్నదని జితేంద్రసింగ్ ద్వారా తెలిసినట్టు తన ఇద్దరు స్నేహితులకు ఆరుశ్ గౌతమ్ తెలిపాడు. దీంతో ఇంటర్వ్యూ కోసం సన్నద్ధమయ్యారు. వీడియో ఇంటర్వ్యూల ద్వారా వారు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. భారత్‌లో తనకు సరైన జీతం ఇచ్చే ఉద్యోగం దొరకటం కష్టంగా మారటంతోనే తాను యాంగ్ కియాన్ జాబ్‌కు ఆసక్తి చూపినట్టుగౌతమ్, ఆయనమిత్రులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం లేదని తల్లిదండ్రులు బాధపడటం, ఇంట్లోని పలు పరిస్థితుల కారణంగాసాగర్ జాబ్‌పైప్రత్యేకఆసక్తిని చూపెట్టాడని గౌతమ్‌చెప్పాడు. అజరు కుమార్, ఆరుశ్ గౌతమ్‌లు ఇద్దరూ దళితులు కాగా.. సాగర్ చౌహాన్ ఠాకూర్ సామాజిక వర్గానికి చెందినవారు. మయన్మార్‌లోని మయవాడ్డీ కేంద్రంగా..: గౌతమ్ తొలుత మయన్మార్‌లోని యంగోన్‌కు వెళ్లారు. కుమార్ చౌహాన్‌లు ఇద్దరు మరో రూట్‌లో వెళ్లారు. యంగోన్‌లో గౌతమ్‌ను తెల్ల యూనిఫామ్ ధరించిన ఇద్దరు సాయుధ వ్యక్తులు తీసుకెళ్లారు. 24 గంటల ప్రయాణం తర్వాత మయవాడ్డీలోని కాంపౌండ్‌కు చేరుకున్నారు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకాక్‌నుంచి గౌతమ్ స్నేహితులు చేరుకున్నారు. పని చేయటానికి నిరాకరిస్తే భౌతిక దాడులు: క్రిప్టోకరెన్సీలో ఇన్వెస్ట్ కోసం వాట్సాప్‌లో ప్రపంచవ్యాప్తంగా పురుషులను ఆకర్షించటానికి మహిళల్లా నటించాల్సి వచ్చిందని గౌతమ్ తెలిపాడు. అలా చేయటానికి నిరాకరించినందుకు ఓ వ్యక్తి తనను కొట్టాడని చెప్పాడు. ఇక్కడి నుంచి వెళ్లాలనుకుంటే 8వేల డాలర్లయినా చెల్లించాలని, లేకుంటే ఏడాదిన్నరపాటు పని చేయాలని బెదిరించాడని వివరించాడు. ఇలాంటి మోసాలపై కేంద్రంలోని మోడీ సర్కారు యువతను అప్రమత్తం చేయలేకపోతున్నదని కొందరు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్టియు డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించిన మండల విద్యాధికారి దాసరి లక్ష్మి



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు)రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను కాంప్లెక్స్ హెచ్‌ఎం. ఎం శ్రీనివాస్, ఎస్టియు అధ్యక్షుడు ఈ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆవిష్కరించారు.శుక్రవారం మంథని పట్టణంలోని ఎమ్మార్సీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మండల విద్యాధికారి దాసరి లక్ష్మి దృష్టికి రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు తీసుకెళ్లారు. ప్రైమరీ స్కూళ్లు, అప్పర్ ప్రైమరీ స్కూల్‌లను ఏ గ్రేడ్ లోకి తీసుకువచ్చేందుకు ఎంఈఓ వారికి సలహాలను అందించారు. వేసవిలో ఎస్‌ఎస్సి ఇన్విజిలేషన్,2022 సంవత్సరపు ఈ ఎల్ ఎస్ మంజూరు కోసం కూడా మండల విద్యాధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఓడ్నాల సహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు భోగే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి జీ శేషాద్రి, మండల ఉపాధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్, ఆర్థిక కమిటీ అధ్యక్షులు బి నగేష్ లతోపాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లింగమంతుల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే...

## దొంతి మాధవ రెడ్డి

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: రెడ్లవాడ గ్రామంలో కొనసాగుతున్న లింగమంతుల స్వామి ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజక వర్గం, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆదేవుణ్ణి కోరుకున్న ట్లు తెలిపాడు ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, ఈదునూరి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవి, గొలుసు రమేశ్,వెంకట్రాం, బాలాజీ,భద్రయ్య, యాదగిరి,బానోత్ శంకర్‌నాయక్,రెడ్లవాడ గ్రామం మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దూదిమెట్ల రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైవోల్టేజ్‌కు ఏపీ పాలిటిక్స్

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సెషన్ ప్రారంభం కానుంది. సభాసమరం స్టార్ట్ కాకముందే ఇంతలోపే ఏపీ పాలిటిక్స్ హైవోల్టేజ్‌కు చేరుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ చుట్టే వ్యవహారం తిరుగుతోంది. వైసీపీకి పదకొండు సీట్లే ఉన్నాయ్..ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి సర్కార్ అంటోంది. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తామని వైసీపీ డిమాండ్ చేస్తోంది.ఈ పరిస్థితుల్లో ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీడియా ముందుకు వచ్చి..పెద్ద బాంబే పేల్చారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని చెప్తూనే..సభకు రాకపోతే వేటేనని కరాఖండిగా చెప్పేశారు. 60 రోజులు సభకు రాకపోతే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అవుతుందని..అది రూల్స్ బుక్‌లోనే ఉందని గుర్తు చేస్తున్నారు. దీంతో మరోసారి హీటెక్కాయి ఏపీ పాలిటిక్స్.గత ఏడాది జూన్ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీలో అధికార పక్షమే ఉంది. విపక్ష వైసీపీ అయితే సభకు వెళ్లడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతోంది. కానీ అది అయ్యే పని కాదని రూల్స్‌ను ప్రస్తావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ నేపథ్యంలో ఏకంగా 15రోజుల పాటు జరగబోతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ హాజరు అవుతుందా అన్నది ఆసక్తిని పెంచుతోంది.అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు అని ఒక పక్కన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. దాంతో వైసీపీ సభకు అటెండ్ కాక తప్పదా అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో కూటమి పార్టీలకే 164 సీట్లు ఉన్నాయి. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దాంతో పాటు విపక్ష హోదా ఇవ్వరు కాబట్టి జగన్‌తో పాటు అంతా సాధారణ ఎమ్మెల్యేలుగానే ఉంటారు.సాధారణ ఎమ్మెల్యేగా ఉంటే తనకు ఇచ్చే సమయం కూడా తక్కువగా ఉంటుందని అంటున్నారు జగన్. విపక్ష నేతగా ఉంటే కచ్చితంగా మైక్ దక్కుతుందని భావిస్తున్నారు. అపోజిషన్ హోదా ఉంటే సీఎం కానీ మంత్రులు కానీ మాట్లాడిన తర్వాత కౌంటర్ చేయడానికి వీలు ఉంటుంది. కానీ ఈసారి జగన్ సభకు వస్తే ఒక సాధారణ సభ్యుడికి ఇచ్చినట్లే అతి తక్కువ సమయం దక్కనుంది.ప్రతిపక్ష హోదా లేకపోతే మాట్లాడేందుకు ఎక్కువ టైమ్ ఇవ్వరని..సభకు రాకుండా ఉంటే అనర్హత వేటు వెంటాడుతోంది. కూటమి ప్రభుత్వం పెద్ద వ్యూహంతోనే ఈ బడ్జెట్ సమావేశాలకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకు చూపి వైసీపీ సభకు అటెండ్ కాకపోతే..11 మంది ఎమ్మెల్యేల మీద వేటు వేసే అంశాన్ని పరిశీలిస్తుందట. అందులో భాగంగానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పేశారని అంటున్నారు. ఒకవేళ చర్యలు తీసుకుంటే కూడా స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులు కూడా తప్పు పట్టే అవకాశాలు ఉండవని లెక్కలు వేసుకుంటున్నారట.సిచ్యువేషన్ చూస్తుంటే బాల్ ఇప్పుడు వైసీపీ కోర్టులోనే ఉన్నట్లు కనిపిస్తోంది. వైసీపీ సభ్యులు సభకు అటెండ్ కాకపోతే ఏదో ఒక డెసిషన్ తీసుకోవాలని కూటమి సర్కార్ భావిస్తోందట. ఆ విషయం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాటల్లో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్లబోనని ఇప్పటికే చెప్పేశారు వైసీపీ అధినేత జగన్. ఈ నెల 12న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని..ఆ మీటింగ్‌లో అసెంబ్లీకి హాజరు కావాలా వద్ద అన్న దానిపై ఫైనల్ డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు.అయితే చాలామంది వైసీపీ నేతలు మాత్రం శాసనసభా సమావేశాలకు వెళ్లడమే బెటరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. ఇచ్చిన టైమ్‌లోనే అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టేలా సబ్జెక్ట్ ప్రిపేర్ చేసుకుని వెళ్లాలని సూచిస్తున్నారట. ఒకవేళ సభలో మాట్లాడే టైమ్ ఇవ్వకపోతే వాకౌట్ చేసి ప్రెస్‌మీట్ పెట్టే అవకాశం ఉండనే ఉందని గుర్తు చేస్తున్నారట. జగన్ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది. అయితే 11మందిలో ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు అయిన కొందరు వైసీపీ సభ్యులు..తమ నియోజకవర్గ సమస్యలను చెప్పుకోవాలని ఆశ పడుతున్నారు. అధ్యక్షా అని సభలో తన గళం వినిపించాలని అనుకుంటున్నారట. దాంతో జగన్ మనసు మార్చుకుని అసెంబ్లీ హాజరవుతారా.? లేక ఏమైనా చేసుకోనీ అని ప్రతిపక్ష హోదా డిమాండ్‌కే కట్టుబడి ఉంటారా అన్నదే చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## లవ్ లైఫ్‌లో సంతోషం అంతంతే.. భారతీయుల్లో అసంతృప్తి



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తమ లవ్ లైఫ్ అంత సంతోషంగా సాగడం లేదని చాలా మంది భారతీయులు చెప్తున్నారు. ఇప్సోస్ అనే సంస్థ 30 దేశాల్లో ప్రేమ జీవితంపై సర్వే నిర్వహించింది. 'లవ్ లైఫ్ శాటిస్ఫాక్షన్ 2025' పేరుతో ప్రేమికుల రోజు సందర్భంగా ఈ సర్వే ఫలితాలను విడుదల చేసింది. సంతృప్తికర ప్రేమ జీవితాలు సాగిస్తున్న వారు భారత్‌లో తక్కువేనని ఈ సర్వే తేల్చింది. కొలంబియాలో అత్యధికంగా 82%, థాయ్‌లాండ్, మెక్సికో, ఇండోనేషియాలో 81% మంది ప్రేమ జీవితాలు సంతృప్తికరంగా ఉన్నట్టు ఈ సర్వేలో తేలగా, భారత్‌లో 63% మంది మాత్రమే సంతృప్తిగా ఉన్నారట. ఉమ్మడి కుటుంబం, కుటుంబ బాధ్యతలు, పని ఒత్తిళ్ల కారణంగా భారతీయులు ప్రేమ, లైంగిక జీవితానికి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారట.





తిరువనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: కేరళలో ప్రైవేటు ఆస్పత్రులు వరుసగా మూతపడుతున్నాయని, 2011 నుండి ఇప్పటివరకు 99 ఆస్పత్రులను మూసివేశారని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న తన వార్తా కథనంలో పేర్కొంది. కేరళ ప్రైవేట్ ఆస్పత్రుల సమాఖ్య (కెపిహెచ్ఎ) అందజేసిన డేటాను ఈ సందర్భంగా ఉటంకించింది. వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువే వుండొచ్చునని భావిస్తున్నారు. ఈ సమాచారం వినగానే కేరళలో ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం సంక్షోభంలో వుందని, కుప్పకూలిపోతోందని భావిస్తే పొరపాటుపడినట్టే. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా తయారవుతుండడమే అసలు కారణం. రోజురోజుకు బలోపేతమవుతున్న ప్రభుత్వ ఆరోగ్య రంగంతో పోటీపడలేక ప్రైవేటు రంగం కుదేలవుతోంది. అత్యంత తక్కువ వ్యయంతోనే అత్యంత నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందడం, ఎలాంటి దోపిడీ వ్యవస్థ లేకపోవడం, పెట్టుబడిదారీ విధానంలో వుండే మోసపూరిత విధానాలు లేకపోవడం కారణాలుగా వున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతోంది. ప్రాణాధారమైన మందులు, అత్యంత కీలకమైన వైద్య సేవలు, చికిత్సలు మరింతమందికి అందుబాటులోకి వచ్చాయి. ఆక్సిజన్ విషయంలో స్వావలంబన సాధించే దిశగా ముందడుగు పడడం పేర్కొనదగ్గ విజయాల్లో ఒకటిగా వుంది. 2,095.63 మెట్రిక్ టన్నుల ద్రవ్య ఆక్సిజన్ నిల్వ సామర్ధ్యంగా వుంది. దీంతో సకాలంలో, సమర్ధవంతమైన చికిత్స రోగులకు అందుతోంది. కొత్తగా 709 కుటుంబ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణంలో గణనీయమైన విజయం సాధించింది. మొత్తంగా 885 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 709 కేంద్రాలను అభివృద్ధిపరిచారు. కీలకమైన ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మూడు న్న రేళ్లలో 25.17లక్షల మంది ప్రజలు లబ్ది పొందారు. విస్తరించిన ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్: ఇక మౌలిక వసతులకు వస్తే, ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్‌ను బాగా విస్తరించింది. 5,415 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనిచేస్తున్నాయి. 380 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. న్యూరో కేథ్ ల్యాబ్‌తో సమగ్రమైన రీతిలో స్ట్రోక్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా తిరువనంత పురంలోని మెడికల్ కాలేజీ దేశంలోనే మొదటి కాలేజీగా గుర్తింపు పొంది జాతీయ బెంచ్‌మార్క్‌ను సృష్టించింది. ప్రైవేటు ఆస్పత్రులకంటే మెరుగ్గా కేన్సర్ చికిత్స: కేన్సర్ విషయంలో కూడా ప్రైవేటు ఆస్పత్రులతో పోల్చుకుంటే కేరళ ప్రభుత్వ కేంద్రాలను నెలకొల్పింది. దేశంలో ప్రభుత్వ రంగంలోనే మొదటిసారిగా, కేన్సర్‌కు రోబొటిక్ సర్జరీని రీజనల్ కేన్సర్ సెంటర్ (ఆర్‌సిసి), మలబార్ కేన్సర్ సెంటర్ (ఎంసిసి)ల్లో ప్రవేశపెట్టారు. కేరళ మౌలిక వసతుల పెట్టుబడుల నిధి నుండి అందిన రూ.562.25కోట్ల నిధులతో ఎంసిసి కేన్సర్ పరిశోధనలో పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థగా ఎదిగింది. అరుదైన వ్యాధుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. తిరువనంతపురం జనరల్ ఆస్పత్రిలో అడ్వాన్స్‌డ్ ఎఐ నిర్దేశిత సాంకేతిక పరిజ్ఞానమైన జి-గెయిటర్‌ను నెలకొల్పడం ద్వారా దేశంలో మొదటి జిల్లాస్థాయి ఆస్పత్రిగా మారింది. సాధారంగా కార్పొరేట్ ప్రైవేటు ఆస్పత్రుల్లోనే దొరికే ఇటువంటి అత్యాధునికి వైద్య సేవలను సాధారణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా పొందగలగడం ప్రభుత్వం సాధించిన మరో ఘనత. ప్రైవేటు రంగం కుప్పకూలుతోందంటే అదేమీ విచారకరమైన విషయంగా చూడరాదు, దాన్ని ప్రజల విజయంగా భావించాలి. లాభార్జనే ధ్యేయంగా పనిచేసే ప్రైవేటు ఆస్పత్రులు సాధారణంగా సామాన్యులు, సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల అవసరాల పట్ల చిన్నచూపు చూస్తాయి. ఆరోగ్య సంరక్షణను కూడా ఒక లాభం సంపాదించే వస్తువుగా చూడడమే వారి లోపం. అటువంటి నేపథ్యంలో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ ఆధిపత్యం వహించే స్థాయికి చేరడమంటే సమాన అవకాశాలు కలిగిన సమాజం దిశగా ఒక అడుగు ముందుకేసినట్లే. ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం వైఫల్యమంటే ఆ సంస్థల ఆర్థిక అసమర్ధత అని మాత్రమే కాదు, పెట్టుబడిదారీవాదం నైతికంగా, రాజకీయంగా కూడా విఫలమవడం కూడా ఒక లక్షణమే. ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం ద్వారా, అందులో పెట్టుబడులు మరింతగా పెట్టడం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు రాబట్టవచ్చని కేరళ ప్రభుత్వం నిరూపించింది. కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణా రంగం అభివృద్ధి చెందుతూ ముందుకు పరుగులు తీస్తోందంటే అది కార్పొరేట్ల దురాశపై ప్రజలు సాధించిన విజయంగా చూడాలి.

( పెంద్యాల రామ్ కుమార్, మంథని ): చైల్డ్‌హుడ్ క్యాన్సర్ ఇంటర్నేషనల్ (సీసీఐ) సంస్థ బాల్యంలో వచ్చే క్యాన్సర్‌ను నిర్మూలించాలనే లక్ష్యంతో 2002లో ఇంటర్నేషనల్ చైల్డ్‌హుడ్ క్యాన్సర్ డే (ఐసీసీడీ)ని స్థాపించింది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 15న అంతర్జాతీయ అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవంను ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర అంతర్జాతీయ సభ్యులతో కలిసి నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 88దేశాల్లో 171 సభ్యత్వాలు కలిగిన సంస్థల సమన్వయంతో బాల్య క్యాన్సర్ డేపై పోరాటం చేస్తున్నారు. క్యాన్సర్‌తో బాల్య మరణాలు నిర్మూలన క్యాన్సర్ మహ్మమ్మారిని తొలగింపు లక్ష్యంతో సంస్థలు పనిచేస్తున్నాయి. నో మోర్ పెయిన్.. నో మోర్ లాస్ నినాదంతో..: నేడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ డేలో నో మోర్ పెయిన్(నొప్పి), నో మోర్ లాస్ (మరణం) నినాదంతో బాల్య క్యాన్సర్ నిర్మూలన దినోత్సవం జరిపేందుకు పిలుపునిచ్చారు. పిల్లల్లో వచ్చే క్యాన్సర్లు: తల్లిదండ్రుల జీన్స్ కారణంగా పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. రెండేళ్ల నుంచి ఆరేళ్ల వయస్సు పిల్లలు ఎక్కువగా బాల్య క్యాన్సర్‌కు గురౌతున్నట్టు బాల్య క్యాన్సర్ నివారణ సంస్థలు గుర్తించాయి. అయితే పిల్లల వయస్సు తక్కువగా ఉండటంతో వారిలోని క్యాన్సర్ లక్షణాలు గుర్తించటం చాలాకష్టంగా ఉంటుంది. మూత్రం, రక్తపరీక్షల ద్వారానే బాల్య క్యాన్సర్లను గుర్తించ టానికి వీలు ఉంటుంది. కిమోథెరపి, రేడియో థెరపి, ఆపరేషన్ల ద్వారా బాల్య క్యాన్సర్లకు చికిత్స ఉంటుందని క్యాన్సర్ నిపుణులు పేర్కొంటున్నారు. న్యూరో బ్లస్టొమా, వీలు స్టీమార్ (కిడ్నీ), ఎపడో బ్లస్టొమా(లీవర్), జమషెడ్ ట్యూమర్, లింపోమాస్, లికోమా క్యాన్సర్.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

## స్పందించిన దాతలకు ధన్యవాదములు

## క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: రామగిరి మండలం రాంనగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అన్నమల్ల విజయ్ కుమార్ కూతురు పెళ్లి విషయం మరియు వారి ఆర్థిక పరిస్థితి రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు గార్లు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ దృష్టికి తీసుకురాగా సభ్యుల సహకారంతో పున్నం మధుకర్ 1516, పల్లె ప్రతిమ పీవీరావు 1000,వెంకటేశ్వర్లు 1000, లక్ష్మీనారాయణ (ఎస్ ఎస్ ఓ)1000, గంట వెంకటరమణ రెడ్డి 500, అసం తిరుపతి 500,దొడ్ల శ్రీనివాస్ 500,సత్యరెడ్డి 500 రూపాయలను, బెల్లం జ్యోతి శ్రీనివాస్ గారు చీర, సింగరేణి లైజార్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మట్టేలను ఈరోజు క్లబ్ సభ్యుల చేతుల మీదుగా పెళ్లి కూతురు అంజలికి అందజేయడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మరియు డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విజయ కుమార్ కుటుంబ పరిస్థితిని లయన్స్ క్లబ్ దృష్టికి రాగానే సభ్యులతో చర్చించగా అందరూ సానుకూలంగా స్పందించి వారికి తోచినంత సహాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు సాయం చేయడం లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు చేతులు గొప్పవి అని అలాగే దేవుడి హుండీలో రూపాయలు వేస్తే భక్తుడు అనుకుంటాం అదే రూపాయలు పేదవారికి సాయం చేస్తే మిమ్మల్నే దేవుడు అనుకుంటారని కాబట్టి ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరుతూ భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు దాతలకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ పీవీ రావు,డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,తీగల శ్రీధర్, ఉడత ఓదెలు, సతీష్,ప్రదీవ్, ఎరబోయిన గంగయ్య మరియు దున సాయిప్రియా,దాసరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# అగ్రదేశాల కురచ బుద్ధి



తమ పనులు కచ్చితంగా, త్వరగా, నాణ్యంగా జరగటానికి అవసరమైన పనిముట్లను రూపొందించుకునే ప్రస్థానంలో మానవులు సాధించిన ప్రగతి అద్వితీయం. తొలినాళ్ల వేట ఉపాయాలు మొదలుకొని నేడు అత్యున్నత శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంగా చెప్పుకుంటున్న కృత్రిమ మేధ (ఎఐ) దాకా ఆవిష్కరణల పథం సాగుతూనే ఉంది. పనిముట్ల మీద ఎవరి ఆధిపత్యం ఉంటుందో సమాజం మీద వాళ్ల పెత్తనమే చెల్లుబాటు అవుతుంది. అత్యంత వేగవంతమైన, ప్రభావశీలమైన కృత్రిమ మేధ మీద ఆజమాయిషీ, అదుపు, అందుకు అవసరమైన విలువల ప్రతిష్ఠాపన, సర్వజనీన శ్రేయస్సును కోరే విచక్షణ ఎలా ఉండాలి? ఏయే ప్రామాణికాలతో ఆ ప్రక్రియ సాగాలి? దేశాల మధ్య పరస్పర సహకారం, పారదర్శకత ఎలా ఉండాలి? ఇత్యాది కీలకమైన అంశాలపై చర్చించి, సమాధానాలు, పరిష్కారాలు చూపాల్సిన ఎఐ పారిస్ శిఖరాగ్ర సదస్సు పూర్తిస్థాయి ఫలితాలు ఇవ్వకుండానే ముగియటం నిరాశాజనకం. సదస్సు తీర్మానంపై భారత్, చైనా సహా 60 దేశాలు సంతకాలు చేసినప్పటికీ- అమెరికా, బ్రిటన్ దానికి దూరంగా ఉండడం వాటి పెత్తందారీ వైఖరికి నిదర్శనం. ఎఐ వంటి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై తమ పట్టు సడలిపోకూడదన్న స్వార్థ బుద్ధికి సంకేతం. విద్య, వైద్యం, పరిశోధన వంటి అనేక రంగాలను, శాస్త్ర సాంకేతిక అంగాలను విశేషంగా ప్రభావితం చేయగలిగిన కృత్రిమ మేధ అన్ని వైపులా పదునున్న కత్తి. వినియోగించేవారి ఉద్దేశాలను బట్టి ఫలితాలు, పర్యవసానాలూ ఉంటాయి. ప్రోది చేయబడిన సమాచారాన్ని ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా లూటీ చేయగలిగిన మతలబు ఇప్పుడున్న మెయిల్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఆధార్ వంటి డేటా అనుసంధాన ప్రక్రియల్లో పుష్కలంగా ఉంది. గూగుల్ వంటి సెర్చి ఇంజన్లలో మన అన్వేషణ, గూగుల్ మ్యాపుల్లో మన సందర్శనల సమాచారం ఆధారంగా మన ఇష్టాయిష్టాలను, అలవాట్లను కార్పొరేట్ వాణిజ్య సంస్థలు సులభంగా గుప్పిట పట్టగలుగుతున్నాయి. తమ వ్యాపార ఉత్పత్తుల ప్రచారాన్ని మన మీద కుమ్మరించి, క్రమేణా వినియోగదారుల జాబితాలోకి బదలాయిస్తున్నాయి. ఇలాంటి సాంకేతిక వ్యవస్థ కన్నా అనేక వందల రెట్ల సామర్థ్యాన్ని, వేగాన్ని కలిగిన ఎఐ వేదికలు దుర్వినియోగం కావన్న గ్యారంటీ ఏముంది? వ్యక్తిగత గోప్యత, దేశ భద్రత, భిన్నాభిప్రాయాలకు అవకాశం కచ్చితంగా దొరుకుతుందన్న భరోసా ఏమిటి? ఎఐ పరిజ్ఞానం మీద కొన్ని దేశాలకో, సంస్థలకో గుత్తాధిపత్యం ఏర్పడితే తలెత్తే పరిణామాలకు ఎవరిది బాధ్యత? ఇలాంటి భయాందోళనలు, సందేహాలూ ముప్పిరిగొంటున్న సమయాన విస్తారమైన చర్చలూ, ప్రజాస్వామ్యబద్ధమైన నియమ నిబంధనలు చాలా అవసరం. వాటి మీద ప్రపంచ దేశాల ఏకీభావం చాలా ముఖ్యం. కానీ, సంతకానికి నిరాకరించటం ద్వారా అమెరికా, బ్రిటన్ దేశాలు ఐక్య కార్యాచరణకు అడ్డంకిగా మారాయి. ప్రపంచ ఉమ్మడి లక్ష్యాల నుంచి, తన బాధ్యత నుంచి వైదొలగిపోతూ అమెరికా ఈ వేదిక మీదా తన ఏకపక్ష వైఖరిని ప్రదర్శించటం ఆందోళనకరం. కృత్రిమ మేధ ఆవిష్కరణకు, అభివృద్ధికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి, ఏళ్ల తరబడిన కృషీ అవసరమని అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర దేశాలూ, కార్పొరేట్ కంపెనీలూ ప్రపంచానికి బోధిస్తే- కొద్ది పెట్టుబడితోనే ఆ పనిని సాకారం చేయొచ్చని చైనా ఇటీవల చాటి చెప్పింది. డీప్‌సీక్ ఆవిష్కరణ ద్వారా సంచలనం కలిగించింది. మెయిల్ మొదలుకొని అన్ని రకాల డిజిటల్ వేదికలను సొంతంగా నిర్మించుకున్న చైనా తన సొంత ముద్రను కాపాడుకుంటోంది. సమాచార సేకరణ, అమ్మకం పెద్ద వ్యాపారంగా మారిన ప్రస్తుత కాలంలో- సొంత సమాచార వ్యవస్థల నిర్మాణం, నిర్వహణ, నియంత్రణలో మనమూ ముందడుగు వేయాలి. గతాన్ని, చరిత్రను వక్రీకరించే సాధనంగా టెక్నాలజీని వాడడమే గొప్పనుకునేలా మన పాలకులు యువతరాన్ని సంకుచిత కూపంలోకి నెడుతున్నారు. శాస్త్రీయ విద్యను, ఆధునిక దృక్పథాన్ని, ప్రజాస్వామిక వాతావరణాన్ని పెంపొందించటం ద్వారా మాత్రమే శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజయాలు సాధించగలం. విచక్షణ, వివేచన, మానవీయతతో కూడిన సమున్నత, సమానత్వ భావనలతోనే కృత్రిమ మేధకు అర్థమూ పరమార్థమూ చేకూరతాయి. ఆ దిశగా పాలకులు ఆలోచించాలి.

# తీరనున్న కమల్ కల...



చెన్నై, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తమిళ సూపర్ స్టార్, విలక్షణ నటుడు కమల్ హాసన్ రాజ్యసభలోకి అడుగుపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ కమల్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో జరిగే రాజసభ్య ఎన్నికల్లో డీఎంకే తమ అభ్యర్థిగా కమల్‌ను ప్రతిపాదించే అవకాశం ఉంది. ఇప్పటికే తమిళనాడు మంత్రి పీకే సేకర్ బాబు కమల్ హాసన్‌తో ఆయన నివాసంలో బుధవారం భేటీ అయ్యారు. రాజ్యసభ అంశం గురించే వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా కమల్ హాసన్ మక్కల్ నిధి మయం(ఎంఎన్ఎం) పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పొత్తులో భాగంగానే ఎంఎన్ఎంకు ఒక రాజ్యసభ సీటును కేటాయించనుంది డీఎంకే.ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే సమయంలో దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి.. కూటమి కడుతున్నట్లు వెల్లడించారు. 2024 సమయంలో డీఎంకేకు మద్దతు ఇచ్చిన కారణంగా కమల్ హాసన్‌కు రాజ్యసభ సీటు ఇచ్చేందుకు గతంలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. జూన్‌లో మొత్తం ఆరు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. దీంతో జులైలో డీఎంకే తరఫున కమల్ హాసన్‌ను నామినేట్ చేయాలనే స్టాలిన్ ఆలోచనను మంత్రి సేకర్ బాబు, కమల్‌తో పంచుకున్నట్లు తెలుస్తోంది. మరి అన్ని అనుకున్నట్లు జరిగితే.. కమల్ హాసన్‌ను త్వరలోనే రాజ్యసభ ఎంపీగా చూడొచ్చు. కమల్ అభిమానులు కూడా ఆయనను ఎంపీగా చూడాలని ఆశపడుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. రాజకీయా పార్టీ పెట్టి 2021లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన కమల్ హాసన్ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. అలాగే అర్బన్ లోకల్ ఎలక్షన్స్ బరిలోకి దిగి 140 చోట్లా పోటీ చేస్తే.. ఒక్కచోట కూడా గెలుపొందలేదు. కానీ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం డీఎంకేకు పూర్తి మద్దతు ఇచ్చిన కమల్.. ఆ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. అనేక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని దేశం కోసం డీఎంకేను గెలిపించాలని కోరారు. అప్పుడు కమల్ పడిన కష్టానికి ఇప్పుడు రాజ్యసభ సీటు ఇచ్చి గౌరవించాలని డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ భావిస్తున్నట్లు సమాచారం.

# అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఎస్సి వర్గీకరణ రిపోర్ట్ పూర్తి తప్పుల తడక

## -ఎస్సి వర్గీకరణ ప్రతులను అంబేద్కర్ విగ్రహా చేతికి కట్టి నిరసన తెలిపిన మాల సంఘం నాయకులు



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఎస్సి వర్గీకరణ రిపోర్ట్ పూర్తి తప్పుల తడక అని మంథని నియోజకవర్గ మాల సంఘం నాయకులు అన్నారు.ఫిబ్రవరి 14వ తేదీని సోషల్ జస్టిస్ బ్లాక్ డే గా ప్రకటిస్తూ మంథని నియోజకవర్గ మాల సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ డా. షేమిమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ ఆధ్వర్యంలో రూపొందిన ఎస్సి వర్గీకరణ ప్రతులను శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహా చేతికి కట్టి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. సందర్భంగా మాలల ఐక్య వేదిక గౌరవ సలహాదారులు కొవ్వూరి రాజలింగు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాల మాల అనుబంధ కులాలను సామజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పరంగా అణిచివేయడానికి మాత్రమే వర్గీకరణ రిపోర్ట్ తీసుకరావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ సుప్రీం కోర్టు సూచనలు సలహాలు పట్టించుకోకుండా జన, కుల గణన, ఎంపరికల్ డాటా,శాస్త్రియత లేకుండా ఏక పక్షంగా వర్గీకరణ రిపోర్ట్ను అసెంబ్లీ ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ మాలలకు పూర్తి వ్యతిరేక పార్టీగా మారిందని,కాంగ్రెస్ పార్టీ,పార్టీ పదవుల్లో గానీ, ప్రభుత్వ పదవుల్లో గానీ మాల మాల అనుబంధ కులాలను పట్టించుకోకుండా ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ఒకే సామాజిక వర్గానికి కొమ్ము కాస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాల, మాల అనుబంధ కులాలపై తమ వైఖరి మార్చుకొని వెంటనే శాశ్వత పరిష్కారం కోసం ఎస్సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టి చట్టం చేసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం సాగించాలని లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రత్యేక్ష పోరాటంకు సిద్ధమావుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాలలు తగిన బుద్ది చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక మండల ఉపాధ్యక్షులు బండారి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అప్పాల పోచమల్లయ్య, నియోజకవర్గం ఇంచార్జ్ కొవ్వూరి వేణు ప్రసాద్, బడికెల స్వామి మిగితా నాయకులు పాల్గొన్నారు.

### లిగ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో



మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ముజ్గి మల్లన్న జాతర

నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: నిర్మల్ రూరల్ మండలం ముజ్గి గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న జాతరలో భాగంగా మూడవరోజు రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మల్లన్న స్వామికి పసుపు బండారి తో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు నిలువెత్తు బంగారంతో తులాభారం చేపట్టారు. కోరిన కోరికలు తీర్చే దేవుడు మల్లన్న స్వామని పలువురు భక్తులు పేర్కొన్నారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు నిర్మల్ జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: కోదాడలో సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ ను శుక్రవారం డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంత ప్రజలకురేబాన్,క్రిజాల్,ఓటు, ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్ల జోళ్ళ బ్రాండ్ లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ రోడ్డు లో తమ సొంత భవనంలోని కె.కె.ప్లాజాలో షేక్ కరీం %ు% ఖాసీం బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ లో అన్ని రకాల కళ్ళ జోళ్ళను అతి తక్కువ ధరలకు అందించే ఉద్దేశంతో సిటీ ఆప్టికల్స్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.ఇటువంటి అవకాశాన్ని కోదాడ పట్టణ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సిటీ ఆప్టికల్స్ వారు వ్యాపార రంగంలో మంచిగా రాణించాలని,దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి,కోదాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,వీరారెడ్డి, బైరు భాస్కర్ గౌడ్, ఉట్కూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్.. తరహాలో జోస్త్...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణలోని జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరానికి (2025-26) సంబంధించి అనుబంధ గుర్తింపు కోసం నోటిఫికేషన్ కూడా ఇవ్వనందున.. ఇప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టవద్దని ప్రైవేట్ ఇంట్ కాలేజీలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.కళాశా లలకు అఫిలియేషన్ ఇచ్చిన తర్వాత గుర్తింపు పొందిన కాలేజీల వివరాలను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచుతామని, ప్రవేశాల షెడ్యూల్ జారీచేసిన తర్వాత వాటిలో మాత్రమే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు బోర్డు సూచించింది. కళాశాలలు పీఆర్వోలను నియమించుకొని ఇప్పుడే ప్రవేశాలు చేపట్టాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇంటర్ బోర్డు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కొత్త అకడమిక్ సెషన్కు ఇంటర్ బోర్డు ఇచ్చే షెడ్యూలు ప్రకారంగానే.. ప్రవేశాలు చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా ప్రవేశా లు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయకముందే కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టొద్దని జూనియర్ కాలేజీల యాజమన్యాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు కూడా ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ ' ద్వారా ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్లైన్లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. జోస్ట్ విధానం అమల్లోకి వస్తే.. ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఆన్లైన్ ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజుల సంగతి ఎలా అనేది ప్రస్తుతం సమస్యగా మారే అవకాశం ఉంది. అదేవిధంగా నియంత్రణ ఉండాల్సి ఉంటుంది. ప్రైవేట్ కాలేజీలో ఇంటర్తో పాటు ఎప్సెట్, జేఈఈ మెయిన్, నీట్ కోచింగ్లు అదనంగా ఇస్తుంటారు. వీటికి ఫీజులు కూడా విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ ఫీజుల విధానంపై త్వరలోనే ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను మార్చి 5 నుంచి మార్చి 24 వరకు నిర్వహించనున్నారు. అయితే ప్రథమ సంవత్సరం ప్రధాన పరీక్షలు మార్చి 19తో ముగియనుండగా.. ఫస్టియర్ ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 24తో ముగుస్తున్నాయి. అదేవిధంగా మార్చి 6 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సెకండియర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగియనుండగా.. ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 25తో ముగుస్తున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

# రేషన్ కార్డుల కోసం పడిగాపులు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: తెలంగాణలో రేషన్ కార్డుల కోసం జనం క్యూ కడుతున్నారు. మీ సేవ కేంద్రాల వద్దకు జనం బారులు తీరారు.గంటల తరబడి నిలబడిమరీ తమకు రేషన్కార్డులు కావాలం టూ దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామసభలు జరిపినా అందులో కొందరికే రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నా వారి దరఖాస్తులు ఏమయిపోయాయో? కూడా తెలియదు. మరోసారి మీ సేవా కేంద్రాల నుంచి దరఖాస్తు చేసుకో వాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఒక్కసారిగా జనం పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుంచి కొత్త దరఖాస్తుల కోసం లక్షలాది మంది ఎదురు చూపులు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రకంగా దరఖాస్తులను కోరలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తర్వాత రేషన్ కార్డులదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో తమకు తెలుపు రంగు రేషన్ కార్డులు కావాలంటూ ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డులుంటే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ దక్కుతాయన్న భావనతో పాటు తమకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందుతుందని భావించి రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్నారు.ఇక విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ వంటి పథకం కూడా అందాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం. అలాగే ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా ఈ కార్డు ముఖ్యం కావడంతో జనం దాని కోసం క్యూ కట్టారు. మీ సేవా కేంద్రాలన్నీ హైదరాబాద్ లో కిటకిటలాడి పోతున్నాయి. మీ సేవా కేంద్రాల్లో వచ్చే వారిలో 90 శాతం రేషన్ కార్డుల కోసమే వస్తున్నారని చెబుతున్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో పాటు మార్చి నెల చివర వరకూ డెడ్ లైన్ విధించడంతో ఒక్కసారిగా జనం కార్డులు కావాలంటూ దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ఒకేసారి నాలుగు పథకాలను గ్రౌండ్ చేయడంతో అయితే ఎక్కువగా రేషన్ కార్డుల కోసమే అత్యధిక దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. వీటన్నింటినీ వడపోసి అర్హులైన వారిని గుర్తించి రేషన్ కార్డులు అందరికీ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**కార్యకర్తలకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ దిశా నిర్దేశం**





ధర్మపురి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ధర్మపురి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి. నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోపే దాదాపు 56 వేల మంది నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగాలు కల్పించారని, ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో అదే విధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను కోరుతున్నామని, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి విద్య పట్ల, ఉద్యోగాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తి అని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు అందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ....పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యపట్ల ఉద్యోగాల పట్ల అనుభవం ఉన్న నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ధర్మపరి నియోజకవర్గ పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. విద్య, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానని, పట్టభద్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘణభట్ల దినేష్, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, బాదినేని రాజేందర్, ముస్కు నిశాంత్ రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదే

**మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి**

**కష్టకాలంలో నా వెన్నంటి ఉన్న మీ అందరికీ అండగా ఉంటా...**

**మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి**

**సోయి లేకుండా గాలికి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ**



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14: పరకాల జీ ఎం ఆర్ గార్డెన్స్ లో భూపాలపల్లి నియోజకవర్గం, శాయంపేట మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథి గా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ %ు% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. అరచేతిలో స్వర్గాన్ని చూపించి, మొండి చేయి చూపించారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ వస్తే పచ్చగా ఉన్న రాష్ట్రాన్ని ఎడారిగా మారుస్తారని ముందుగానే మన కేసీఆర్ గారు చెప్పారు. ప్రజల కోసం పనిచేసే వాళ్ళమే ఇక్కడ ఉన్నాం. దేవుళ్ళ మీద ఓట్లు వేసే, అన్ని ఓట్లు అయిపోయినవి,ఆయన వేసే ఓట్ల మీద ప్రజలకి నమ్మకం లేకుండా పోయింది. మండలంలో ఎక్కడెక్కడ గ్రామ శాఖ అధ్యక్షుడు లేని దగ్గర నూతన కమిటీలను కూడా త్వరలో వేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. మన కెసిఆర్ నాయకత్వంలో అన్ని సంక్షేమ పథకాలను వారి ఇంటికి వెళ్ళి తీసుకెళ్ళి లబ్దిదారులకు అందచేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఈ రోజు అబద్దాలను కూడా నిజంగా జరిగినట్టే సిగ్గు లేకుండా ఎలా చెప్తున్నారో మనకి అర్థం అవుతుంది. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థ ఎన్నికల్లో మన వాళ్ళు గెలవాలి అని కచ్చితంగా పని చేయాలి. అన్ని మండల గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేయాలి అని, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...ఈ రోజు ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించిన ఘనత మాది.ఫుడుపాయిజాన్ తో విద్యార్థులు చనిపోయిన పట్టించుకొని ఘనత రేవంత్ రెడ్డిది. కెసిఆర్ గారిని అసెంబ్లీ కి రారా అని పిలుస్తున్నావ్ మా కేటీఆర్, హరీష్ రావు లనే తట్టుకోలేక పోతున్నావ్ మరీ కేసీఆర్ అసెంబ్లీ లో అడుగుడితే నువ్వు కనుమరుగైపోతావ్...కష్టకాలంలో నా వెన్నంటి ఉన్న మీ అందరికీ అండగా ఉంటా, ప్రాధాన్యత కూడా మీకే ఉంటదని సభ ముఖమగా తెలియచేశారు. పక్కనే ఉండి మోసం చేసి పోయిన వాళ్ళందరినీ వదిలిపెట్టే సమస్యే లేదు.బి ఆర్ ఎస్ ఎస్ జెండా పట్టుకుని కేసీఆర్ గారి నాయకత్వంలోనే పనిచేస్తాం,ప్రతి కార్యకర్త కష్టనష్టాలో అండగా ఉంటాం.అధికార దర్పంతో మన కార్యకర్తల పై అక్రమ కేసులు పెడితే ఉరుకునే సమస్యే లేదు. ఎంత దూరం అయిన వెళ్తాం,ప్రభుత్వాన్ని నిలదీస్తాం.ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిర్ణయించేది మీరే,గెలిపించే బాధ్యత కూడా మీదే..ఈ ఎన్నికలు మీ సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ విధానంలో జరుగుతాయని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# వాలెంటైన్స్ డే మీకోసం కాదు... కేవలం వాళ్లకోసమే...

### వాలెంటెన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ డేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్లు. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న హరిహరవిరమల్లు పోస్టర్



హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది.

# కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్



మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.




# హీరోయిన్ సంధ్య ఇలా మారిపోయిందా..?




వాలెంటైన్స్ డే.. ఈ సందర్భంగా థియేటర్లలో ఒకప్పటి ప్రేమకథలు చిత్రాలు మరోసారి సందడి చేస్తున్నాయి. అలాగే సినీప్రియుల మదిలో నిలిచిన అద్భుతమైన లవ్ స్టోరీ చిత్రాల్లో ప్రేమిస్తే ఒకటి. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన ఈ ప్రేమకథ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ ప్రతి ఒక్కరిని హత్తుకుంది. అలాగే ఈ చిత్రంలోని సాంగ్స్ ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఈ సినిమా లవ్ ఫెయిల్యూర్ కుర్రాళ్లకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో భరత్, సంధ్య హీరోహీరోయిన్లుగా నటించి మెప్పించారు. వీరిద్దరి యాక్టింగ్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. ఇక ఈ సినిమాతోనే వెండితెరకు కథానాయికగా పరిచయమయ్యింది సంధ్య. మొదటి సినిమాతోనే తెలుగులో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రేమిస్తే సినిమాతో వచ్చిన స్టార్ డమ్ ఆ తర్వాత కాపాడుకోలేకపోయింది సంధ్య. హీరోయిన్ గానే కాకుండా సహాయ నటిగా కనిపించింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. పవ్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన అన్నవరం సినిమాలో పవన్ చెల్లిగా కనిపించింది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన సంధ్యకు అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకే ఆమె సినిమాలకు దూరమయ్యింది. 2015లో చెన్నైకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అర్జున్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం గురువాయూర్ ఆలయంలో జరిగింది. వీరికి ఒక పాప జన్మించింది. ప్రస్తుతం సంధ్య తన ఫ్యామిలీ తో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం సంధ్య లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. అందులో సంధ్య లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్.

# ఆ హీరోతోనే మోహన్‌బాబు బయోపిక్ తీస్తా : మంచు విష్ణు



తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను 'డైలాగ్ కింగ్' అని, 'కలెక్షన్ కింగ్' అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు. 'కన్నప్ప' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు. ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హెూమ్ బ్యానర్ లో తెరకెక్కిన 'ఆకాశం నీ హద్దురా' సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటిచడానికి అంగీకరిస్తారేమో చూడాలి.

# యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్‌గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళు ..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్. నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.